# పేట రైతుల పాదాలు కడుగుతా

- కాంగ్రెస్‌కు ఓటమి భయం
- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- అభివృద్ధి చూసి ఓటెయ్యాలి : ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి
- రోడ్‌షోకు కదలొచ్చిన గులాబీ దండు



రోడ్‌షోలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్.రెడ్డి, చిత్రంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 28: కృష్ణా జలాలతో నారాయణపేట నియోజకవర్గ రైతుల కాళ్లు కడుగుతానని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆయన ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో ఉన్న అభివృద్ధి, ఎమ్మెల్యేగా ఎస్‌ఆర్‌రెడ్డి వచ్చిన తరవాత అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 139 గ్రామాలు, 24 మున్సిపల్ వార్డులలో రెండు నెలలుగా నా గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్న 47 వేల మంది నా గులాబీ సేనికులకు, అన్నాతమ్ముళ్లు, అక్కచెల్లెళ్లకు ముందుగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నన్నారు. ప్రతి కార్యకర్త నేను తొమ్మిది ఏండ్లుగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొత్తగా మన పార్టీ రూపొందించిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నేను రుణపడి ఉంటాన్నారు. ఇంకా పోలింగ్ జరగలేదు, రిజల్ట్ రాలేదు, అప్పుడే కాంగ్రెస్ నాయకులకు ఓటమిభయం పట్టుకుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని దాడులు చేయించినా నేను కాని, నా కార్యకర్తలు కాని భయపడేది లేదన్నారు. ఈ ఎన్నికల్లో నారాయణపేట నియోకవర్గ ప్రజల ఆశీస్సులతో తిరిగి అఖండ మెజార్టీతో గెలవబోతున్నాన్నారు. రెండు నెలలుగా గ్రామ గ్రామానా ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలే ఇందుకు నిదర్శనమన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా చేసి రబీకి పెట్టుబడి లేకుండా చేసింది కూడా కాంగ్రెస్ నాయకులేన్నరు. ప్రతిపక్షంలో ఉంటేనే రైతుల బాగు కోరని కాంగ్రెస్ తప్పి అధికారంలోకి వస్తే రైతులను నిండా ముంచడం ఖాయమన్నారు. అందుకే రైతుల్లారా కాంగ్రెస్ వాళ్లతో జాగ్రత్త అని అన్నారు. మరోసారి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. రేవంత్‌రెడ్డి మొన్న జరిగిన బహిరంగ సభలో ఎవరో రాసిచ్చింది చదివి వెళ్లాడన్నారు. నీకు రాసిచ్చిన ఆయనే ఐదేండ్లకు నారాయణపేటకు వచ్చి వెళ్తాడు. అలాంటాయనకు నారాయణపేటలో ఈ ఐదెండ్లలో నేను ఎంత అభివృద్ధి చేసింది ఆయనకేం తెలుసన్నారు. నారాయణపేటలో నీవు తిరిగిన డబుల్ రోడ్‌ను అడుగు చెబుతుందన్నారు. పిల్లలను అడుగు ఒకటి కాదు, రెండు కాదు నాలుగు పార్కులు ఏర్పాటు చేశాడని చెబుతారన్నారు. మీ కాంగ్రెసోళ్లను అడుగు ఊరూరికీ బీటీ రోడ్లు, గ్రామ గ్రామనా సీసీ రోడ్లు ,రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠదామాలు, డంపింగ్ యార్డులు, హరితాహారం మొక్క ల గురించి చెబుతారన్నారు. విద్యార్థులను అడుగు మండలం మండలంలో జూనియర్ కళాశాల , జిల్లా కేంద్రంలో ప్ర భుత్వ డిగ్రీ కళాశాల, అగ్రికల్చర్ పాలాటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసి మాకు ఉన్నత చదువుకోవడానికి మా ఎమ్మెల్యే ఎస్. ఆర్‌రెడ్డి కృషి చేశారని చెబుతారన్నారు. పార్టీలు మారే గురించి నువు చెబుతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టు ఉం దన్నారు. ఏబీవీపీలో మొదలైన నీ ఊసరవెల్లి రంగులు బీజేపీ, టీడీపీ, టీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌ల వరకు వచ్చిందన్నారు. ఎన్నికలైన తరవాత నీవు ఏ పార్టీ మారతావో ఆ దేవుడికే తెలియాలన్నారు. నారాయణపేటలో కలెక్టర్ కార్యాలయం లేదంటావా, నారాయణపేట మున్సిపాల్టీని మూడవ గ్రేడ్ నుంచి రెండో గ్రేడ్‌కు తీసుకువచ్చింది కూడా నేనే నన్నారు. తెలంగాణాలోనే రెండో మున్సిపాల్టీగా ఏర్పాటు అయిన నారా యణపేటకు రాష్ట్ర స్థాయిలో తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చిన ఘనత కూడా నాదేనన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురంచి రేవంత్‌రెడ్డి తెలుసుకోవాలన్నారు. కొడం గల్‌లో నిన్ను ఖతం చేస్తే మల్కాజ్‌గిరికి పోయావ్ అక్కడ కూడా శంకరగిరి మాన్యాలు తప్పవని ఈ సారి కామారెడ్డికి పోయినవ్ అక్కడ ప్రజలు నీ రాజకీయ జీవితానికే పులిస్టాప్ పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నియో జక వర్గం ప్రజలకు మళ్లీ చెబుతున్నా నారాయణపేట నియోజక వర్గంలో కోయిల్‌కొండ, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాలకు సాగు నీరు తీసుకురావడమే ధ్యేయ మన్నారు. గత ఎన్నికల్లో జిల్లా తెస్తానని చెప్పి తెచ్చానో అలాగే మళ్లీ చెబుతున్నా 8 నెలల్లో కాలువలు తవ్వించి సాగునీరు అందించి రైతుల పాదాలు కడుగుతానన్నారు. రెండు రోజులు అప్రమత్తంగా ఉండండి, ప్రలోభాలు పెట్టడానికి కాంగ్రెసోళ్లు వస్తుంటారు. వారి ప్రలోభాలకు లొంగితే 50ఏండ్లు గోస పడతారని ప్రజలకు సూచించారు. ఓటు వేసే ముందు ఈవీఎం మిషన్‌లో ఉన్న 4వ నంబర్ దగ్గర నాఫోటే, కారు గుర్తు బొమ్మ ఉంటుంది, ప్రక్కన నీలి రంగు బటన్ ఉంటుంది దానిపై మూడు సెకండ్లు ఒత్తి పట్టు కొవాలని కొరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



రోడ్‌షోకు తరలి వచ్చిన జనం



రోడ్‌షోకు డప్పు మేళాలతో తరలి వస్తున్న జనం

## రాష్ట్రంలో మళ్లీ గెలిచేది బీఆర్‌ఎస్సే..

- దమ్ముంటే నా మీద గెలువు
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి)నవంబర్ 28: రాష్ట్రంలో మళ్లీ గెలిచేది పక్క బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని కొడంగల్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పట్నం నరేం ద్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల ంలోని రేణివట్ల, నిడ్జింత గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదు కద,ముఖ్యమంత్రి ఆఫీస్‌లో అటెండర్ కూడా కాలేవు.అని అన్నారు.అలాగే మూడవ సారి కేసీఆర్ ముఖ్యమంత్రి తో హాట్రిక్ కొట్టాడం పక్క అని అన్నారు. అలాగే నూతన ప్రభుత్వం ఏర్పాడగానే సీఎం కేసీఆర్ కొత్త మ్యాని ఫెస్టోను అమలు చేస్తారాని అన్నారు.ప్రభుత్వ పథకాల లబ్దిదా రులంతా ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నందున ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు తిరుగు లేదాని అన్నారు.6 గ్యారింటీలు కాదు కాంగ్రెస్‌కే గ్యారాంటి లేదాన్నారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదాల పార్టీఅని కాంగ్రెస్ పార్టీ దోరల పార్టీ అని అన్నారు. కేసీఆర్ కాలు గోటికి కూడా సారి పోవు,దమ్ముంటే నామీద గెలవా ఛి సవాల్ చేశారు.కాంగ్రెస్ వాళ్లు ఓట్లప్పుడే వస్తారు.మళ్లీ కానబడారు,పదిరోజులు బిర్యాణి కావాల,5 సంవత్సరాలు పప్పు అన్నం కావా ఛి ప్రజలను కోరారు.అలాగే రైతులు భందుతో,24గంటల కరెంట్ తో పంటపం డి చకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా తన గ్రామంలోనే దాన్యాన్ని అమ్ముకొని సంతో షుగా ఉన్నారన్నారు.రెండవసారి కూడా భారీ మెజర్టీతో గెలిపిం చాఛి ప్రజలను కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర పైనాన్స్ డైరెక్టర్ సలీం,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో భరోసా

మరికల్, నవంబర్ 28: తెలంగాణ ప్రభుత్వం అధికా రులోకి రాగనే భూమి లేని నిరుపేదలకు సైతం కేసీఆర్ బీమాతో ఇంటిలో ఎవరైన మృతి చెందితే వారికి ఐదు లక్షల బీమాతో వారి కుటుంబనికి కేసీఆర్ భరోస కల్పిస్తారని నాకరాయణ పేట జెడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖా రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈసం ద్భంగా అమె మట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ను , నారాయణ పేట జిల్లా అభివృద్ధి, మరికల్ మండల అభివృద్ధికి కృషి చేసిన ఎస్.ఆర్ రెడ్డిని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించా ఛి కోరారు. అలాగే మండలం లోని మద్వార్, అప్పంపల్లి, పెద్ద చిం తకుంట, పల్లేగడ్డ, రాకొండ, వెంకటపూర్, ఎలిగండ్ల, పస్పుల,ఇబ్రాహింపట్నం, తీలేరు, పుసల్‌పాడ్,గ్రామల్లో కుడ బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈకార్యాక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీలు గోపాల్, సూజాత, నాయకులు కొండారెడ్డి, హన్మిరెడ్డి, ఎల్.రాములు, కృష్ణయ్య, జగదీశ్, బసంత్, హచ్‌శ్రీనివాసులు,కస్పే శ్రీనివాసులు, కస్పే లక్ష్మయ్య, రామన్‌గౌడ్, గాదం మల్లేశ్, బాలస్వామి, ప్రకాశ్, రాజేందర్ రెడ్డి, రాయుడు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన తండాల అభివృద్ధి

ధన్వాడ, నవంబర్ 28: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే గిరిజన తండాల అభివృద్ధి జరిగిందని నారాయణ పేట జిల్లా బీఆర్‌ఎస్ ఎస్టీ సేల్ అధ్యక్షుడు కిషాన్ నాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని మందిపల్లి పాత,కొత్త తండాల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయా ఛి ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. ఈసం ద్భంగా అయాన మట్లాడుతూ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. గిరిజన తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించిన ఎస్.ఆర్ రెడ్డికి కారు గుర్తుకు ఓటు వెయా ఛి కోరారు. అలాగే మండలం లోని రాంకిష్టయ్యపల్లీలో సర్పంచ్ మాధవరెడ్డి అద్వర్యంలో కారు గుక్తుకు ఓటు వెయా ఛి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈకార్యాక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, గిరిజనులు, కార్యాకర్తలు తదితరులు పాల్గొన్నారు.